ప్రజాశక్తి

శుక్రవారం 15 మార్చి 2024   8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



ఒంగోలులో బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు

విధేయతకు పట్టం

- ఉమ్మడి జిల్లాలో ముగ్గురికి టిక్కెట్లు ప్రకటించిన టిడిపి
- గిద్దలూరులో అశోక్‌రెడ్డి.. మార్కాపురంలో కందుల.. కందుకూరులో ఇంటూరి
- దర్శి అభ్యర్థిపై ఎటూ తేల్చని అధిష్టానం



అశోక్‌రెడ్డి (ఫైల్) నారాయణరెడ్డి (ఫైల్) నాగేశ్వరరావు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

తెలుగుదేశం తాజా జాబితాలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మూడు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. గిద్దలూరులో ఇన్‌ఛార్జిగా ఉన్న ముత్తుముల అశోక్‌రెడ్డిని, మార్కాపురం అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డిని ప్రకటించారు. కందుకూరు నియోజకవర్గానికి ఇంటూరి నాగేశ్వరరావును ప్రకటించారు. జిల్లాలో ప్రకటించిన అభ్యర్థులు ఇద్దరూ పార్టీకి విధేయతగా ఉన్నారు. అధికారంలో లేకపోయినా పార్టీ తరపున అనేక అంశాల్లో గట్టిగానే నిలబడ్డారు. దీంతో వీరికే తిరిగి టిక్కెట్లు ఖరారు చేశారు.

గిద్దలూరు ఇన్‌ఛార్జిగా ఉన్న ముత్తుముల అశోక్‌రెడ్డి కొంతకాలంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఊళ్లలో బలం పెంచుకునే దిశగా అడుగులు వేశారు. అందుకే గిద్దలూరు టిక్కెట్టును జనసేన కోరినా తెలుగుదేశం నుంచి అంగీకరించలేదు. జిల్లా నేతలు కూడా అశోక్‌రెడ్డి కోసం గట్టిగానే నిలబడ్డారు. 2014లో వైసిపి నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో తెలుగుదేశం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు. పార్టీలోకి వచ్చినప్పటి నుంచి ఆయనకు తగిన ప్రాధాన్యత ఇచ్చారు. ఇప్పుడు కూడా రెండో సారి టిక్కెట్టు ఇచ్చారు. పార్టీ కోసం గట్టిగా కృషి చేయడం వల్లనే ఆయనకు తగిన ప్రాధాన్యత లభించింది. మార్కాపురం విషయంలో కొంత వెనుకాముందూ ఆలోచించినా చివరికి పార్టీలో చాలాకాలం నుంచి ఉన్న కందుల నారాయణరెడ్డినే అభ్యర్థిగా ప్రకటించారు. ఈయన గతంలో ఒక పర్యాయం ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత మార్కాపురంలో ప్రతిసారీ తెలుగుదేశం తరపున పోటీ చేస్తున్నారు. వరుసగా ఓటమిపాలైనా పార్టీ కోసం నిలబడ్డారు. ముఖ్యంగా వెలిగొండ కోసం పాదయాత్రలు వంటివి చేపట్టారు. పశ్చిమాన చంద్రబాబు, లోకేష్ పర్యటనలు విజయవంతంగా నిర్వహించారు. అందుకే తర్జనభర్జనలు పడ్డా చివరికి కందుల నారాయణరెడ్డికే టిక్కెట్టు కేటాయించారు. ఇక దర్శి ఒక్కటే మిగిలింది. నిన్నటి వరకూ ఈ సీటు జనసేనకు కేటాయించారు. అయితే బిజెపితో పొత్తు తెరపైకి రావడంతో జనసేనకు కొన్ని సీట్లు తగ్గించారు. దీంతో దర్శి మళ్లీ తెలుగుదేశం నుంచే పోటీచేసే అవకాశం వచ్చింది. దీంతో ఇక్కడ ఎక్కువ మంది టిక్కెట్టు ఆశించడంతో పాటు పార్టీ కూడా ▶ 2లో

దేశ సంపదను

కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ

- లిఖిత పూర్వక హామీల అమలులో విఫలం
- రైతు ఉద్యమాన్ని దెబ్బతీసేందుకు బిజెపి కుట్ర
- ఉత్సాహంగా ఎస్‌కెఎం, కార్మిక సంఘాల ఐక్యవేదిక బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశ సంపదను కార్పొరేటర్లకు ప్రధాని నరేంద్ర మోడీ దోచిపెడుతున్నారని, లిఖిత పూర్వక హామీలను అమలులో విఫలమయ్యారని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు ధ్వజమెత్తారు. ఢిల్లీలో సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న మహా పంచాయత్ కార్యక్రమానికి సంఘీభావంగా ఒంగోలు నగరంలో గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీ మినీ స్టేడియం, నెల్లూరు బస్టాండ్, కలెక్టర్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, కొండపైన శివాలయం, జిల్లా గ్రంథాలయం, కోర్టు సెంటర్, మంగమూరు రోడ్డు క్రాస్ రోడ్, కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్, ఆర్టీసీ బస్టాండ్, అద్దంకి బస్టాండ్, బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్, పాత కూరగాయల మార్కెట్ మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది. అనంతరం జరిగిన సభకు సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ఎస్. లలితకుమారి, భీమవరపు సుబ్బారావు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ 2021 డిసెంబర్ 9వ తేదీన ఢిల్లీలో రైతు ఉద్యమం ▶ 2లో



చెక్కు అందజేస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

మహిళలకు అండగా ప్రభుత్వం

- జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ
- వైఎస్ఆర్ ఈబిసి నేస్తం చెక్కులు అందజేత

▶ 8లో

ఉపాధి కోల్పోయిన

కార్మికులను ఆదుకోవాలి..

- మూతేసిన గ్రానైట్ పరిశ్రమలు తెరిపించాలి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందార్

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ప్రభుత్వ విధానాల వల్ల గ్రానైట్ పరిశ్రమలు మూతపడటంతో ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ గ్రానైట్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన గ్రానైట్ పరిశ్రమలకు ప్రభుత్వం రాయితీలు కల్పించాలని, విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ ఈ నెల 10 నుండి గ్రానైట్ పరిశ్రమలను యజమానులు నిరవధికంగా మూసివేయడంతో 250 గ్రానైట్ పరిశ్రమల్లో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ పని చేస్తున్న వేలాది మంది కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. మూతేసిన పరిశ్రమలు ఎప్పుడు తెరుచుకుంటాయో తెలియక ఇప్పటికే ఒడిశా, బీహార్, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ వంటి పలు రాష్ట్రాల కార్మికులు తమ కాంట్రాక్టర్ల ద్వారా తమ సొంత రాష్ట్రాలకు తరలివెళుతున్నారని చెప్పారు. ప్రభుత్వంతో ఒప్పందం కుదిరితే మూతపడిన పరిశ్రమలు తిరిగి తెరుచుకుంటాయనే ఆశతో మిగిలిన వందలాది కార్మికులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. వీరందరికీ ప్రభుత్వం రేషన్ కల్పించి ఆదుకోవాలని, పరిశ్రమల యజమానులు కూడా వారికి ఆశ్రయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి, పరిశ్రమల యజమానులకు మధ్య జరుగుతున్న వివాదంతో కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రానైట్ పరిశ్రమల యజమానులతో సంప్రదింపులు జరిపి సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకొని మూతేసిన గ్రానైట్ పరిశ్రమలను తెరిపించి.. వీధినపడ్డ వేలాది కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు రాంబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మజుందార్

కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ

(మొదటిపేజీ తరువాయి)

విరమణ సందర్భంగా ప్రధాని మోడీ దేశ రైతాంగానికి క్షమాపణలు చెప్పారన్నారు. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు సమగ్ర పంటల ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం కలిపి కనిష్ట మద్దతు ధర వచ్చేలా, దానికి చట్టపరమైన హామీ కల్పించేలా లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. రైతు ఉద్యమం సందర్భంగా మతి చెందిన 750 మంది రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ 60 సంవత్సరాల నిండిన పేద రైతుకు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచనను వెంటనే కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ డి సర్దార్ మాటాడుతూ దేశంలోని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను తిరిగి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకురాలు కల్పన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధి హామీ పనికి 200 రోజులకు పెంచాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్, దాసరి సుందరం, కె.జార్జ్, సిపిఎం, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శులు జి.రమేష్, పివిఆర్ చౌదరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంక టేశ్వర్లు, నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా కార్య దర్శి కంకణాల రమాదేవి, ఎపి రైతుసంఘం జిల్లా నాయకులు పెంట్యాల హనుమంతరావు, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఆర్,మోహన్ పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విధేయతకు పట్టం

(మొదటిపేజీ తరువాయి)

కొందరికోసం వేచిచూస్తోందన్న చర్చ సాగుతోంది. మొన్ననే ఇక్కడ ఇన్‌ఛార్జిగా గోరంట్ల రవికుమార్‌ను నియమించారు. లోకేష్ యాత్రకూ ఆయన మంచి సహకారం అందించినందున పార్టీ పగ్గాలు ఇచ్చారు. ఈయన టిక్కెట్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇక్కడ పలువురు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పేరును పరిశీలిస్తున్నారు. ఆయన ఇంకా బయటకు వచ్చి బహిరంగంగా తన అభిప్రాయం చెప్పే పరిస్థితి కనిపించడం లేదు. నోటిఫికేషన్ వచ్చేదాకా ఆగాలా? అనే సందిగ్ధంలో ఉన్నారు. గొట్టిపాటి నరసయ్య కుమార్తె కూడా రంగంలో ఉన్నారు. బాచిన కృష్ణచైతన్య, గరికపాటి వెంకట్‌లు టిక్కెట్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అధిష్టానం ఎవరినీ తేల్చలేక జాబితాలో పెట్టలేదు. ఇక్కడ మొదటి ప్రాధాన్యతల్లో మాజీ మంత్రి శిద్దా పేరు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. నోటిఫికేషన్ వచ్చే లోపు దర్శి అభ్యర్థి ఎవరన్నది తేలుతుందా? లేదా? చూడాలి.

పొగాకు బేళ్ల అమ్మకం

కొండపి : కొండపి వేలం కేంద్రానికి కట్టావారిపాలెం, నర్సింగోలు గ్రామాలకు చెందిన రైతులు 754 పొగాకు బేళ్లను గురువారం అమ్మకానికి తెచ్చారు. అందులో 694 బేళ్లుఅమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 60 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.230, అత్యల్ప ధర రూ.220, సరాసరి ధర రూ.229.72 పైసలు పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. వేలంలో వివిధ కంపెనీల ప్రతినిధులు , రైతులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

పొదిలి : గర్భిణులు, బాలింతలు పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలని సిడిపిఒ సుధా మారుతి తెలిపారు. మండల పరిధిలోని కంబాలపాడులో పోషన్ పక్వాడ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిడిఒ జీరో నుంచి ఆరు సంవత్సరాల పిల్లల బరువు, ఎత్తు పరిశీలించారు. అనంతరం పిల్లలకు మల్టీ విటమిన్ సిరప్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుభాషిణి, అంగన్‌వాడీలు ప్రజావతి, నిర్మల, మల్లేశ్వరి సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
3
శుక్రవారం 15 మార్చి 2024

వైఎస్ఆర్ చేయూత చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

వైఎస్ఆర్ చేయూత మహిళలకు వరమని జిల్లాపరిషత్ ఛైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి దర్శి నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్రెడ్డి తెలిపారు. పిజిఎన్ కాంప్లెక్స్ కళ్యాణ మండపంలో వైఎస్ఆర్ చేయూత చెక్కులు లబ్ధిదారులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ చేయూతతో అన్నివర్గాల పేదలకు మేలు జరుగుతుందన్నారు. అనంతరం టిడిపి-జనసేన పార్టీల అరాచకానికి చనిపోయిన గీతాంజలికి మద్దతుకుగా గడియారస్తంభం సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి గోళ్లపాటి సుధారాణి అచ్చయ్య, ఎంపిడిఒ హనుమంతరావు, కార్పొరేషన్ డైరెక్టర్లు కుమ్మిత అంజిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు హరీష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొదిలి : ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు గిద్దలూరు ఎమ్మెల్యే, వైసిపి మార్గాపురం నియోజక వర్గ ఇన్ఛార్జి అన్నా వెంటక రాంబాబు తెలిపారు. పొదిలి, కొనకనమిట్ల మండలాల పొదుపు మహిళలకు వైఎస్ఆర్ చేయూత 4వ విడత చెక్కులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత పథకంతో మహిళలు ఆర్థికంగా అభివద్ధి చెందారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు ,సర్పంచులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మార్కాపురంలో చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే, జంకె

పామూరు : పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ తెలిపారు. వైఎస్ఆర్ చేయూత నాలుగో విడత చెక్కులు లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం సిఎం జగన్మోహన్రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.రామ్రెడ్డి, యాదల వెంకట సాయి, షేక్ షాందాబాషా, ఆర్.రాంబాబు, మెడపల్లిని గురవయ్య, పి.రవి కందుల శ్రీనివాసరెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు

మార్కాపురం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు గిద్దలూరు ఎమ్మెల్యే, వైసిపి మార్కాపురం నియోజక వర్గ ఇన్ఛార్జి అన్నా వెంకట రాంబాబు, ఎపిఐఐఎస్ఎస్ ఛైర్మన్ జంకె వెంకటరెడ్డి తెలిపారు. డిఆర్డిఎ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ చేయూత నాలుగో విడత చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ముఖ్యమంత్రి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకష్ణ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ డాక్టర్ మొఘల్ షంషీర్ అలీబేగ్, వైస్ ఛైర్మన్లు ఇస్మాయిల్, చాతరాజు పల్లి అంజమ్మ, మెప్మా పట్టణ అధ్యక్షురాలు దొడ్డ భాగ్యలక్ష్మి, కౌన్సిలర్లు, గహసారథులు పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్ : ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. వైఎస్ఆర్ చేయూత నాలుగో విడత చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ వైఎం.ప్రసాద్ రెడ్డి, ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, నాయకులు బైరెడ్డి తిరుపతిరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, షేక్ బుజ్జి, భువనగిరి వెంకటయ్య, బొర్రాజు రమణయ్య , ముడుమాల నారాయణరెడ్డి, వాడ లక్ష్మిరెడ్డి, షేక్ గౌస్, అంబాల శేఖర్ రెడ్డి, అద్దంకి రమణయ్య, ముప్పాళ్ళ వసంత కుమార్, ప్రకాష్ రెడ్డి, మిరియం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా ఢీకొన్న బైకులు..
ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి-ముండ్లమూరు

బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఓ ఉపాధ్యాయుడు మృతిచెందాడు. మరో ఉపాధ్యాయుడికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని రాజగోపాల్ రెడ్డి నగర్-ఉల్లగల్లు గ్రామాల మధ్యలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, అద్దంకి గ్రామానికి చెందిన లింగంగుంట సునాథ్ (48) ముండ్లమూరు మండలంలోని రాజగోపాల్ రెడ్డి నగర్ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. రోజులాగే గురువారం పాఠశాలకు వెళ్లి విధులు ముగించుకొని సాయంత్రం నాలుగు గంటల సమయంలో కమ్మవారిపాలెం పాఠశాలలో పనిచేస్తున్న సుబ్బారావు అనే ఉపాధ్యాయుడితో కలిసి బైకుపై ఉల్లగల్లు వస్తున్నారు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న బైకు ఢీకొంది. దీంతో సునాథ్ అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ఉపాధ్యాయుడికి స్వల్ప గాయాలయ్యాయి. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మతుడి భార్య సుభాషిణి అద్దంకి మండలం చక్రాయపాలెం గ్రామంలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది ముండ్లమూరు ఎఎస్ఐ పవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

వైసిపి కార్యాలయం ప్రారంభం

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలోని కొలుకుల రోడ్డులో ఏర్పాటు చేసిన వైసిపి నియోజకవర్గ స్థాయి కార్యాలయాన్ని వైసిపి నియోజకవర్గ ఇన్ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసిలు చేదూరి విజయభాస్కర్, వాగ్యా నాయక్, మాకం జాన్పాల్, సర్పంచులు రామావత్ అరుణాబాయి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, ఎఎంసి మాజీ ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్రెడ్డి, సింగారెడ్డి పోలిరెడ్డి, నాయకులు గుమ్మా యల్లేష్ యాదవ్, నర్రెడ్డి వెంకటరెడ్డి, రాములు నాయక్, జాన్, మురళీధర్రెడ్డి, నియోజకవర్గ మహిళా నాయకురాలు సరళా కుమారి, గుర్రపుశాల సర్పంచి పద్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల దాడులు

కొత్తపట్నం : విద్యుత్ అధికారులు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం దాడులు నిర్వహించారు. సిబ్బంది మొత్తం 35 బందాలుగా ఏర్పడి విద్యుత్ సర్వీసులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఓ సర్వీసు, 16 కేటగిరి సర్వీసులు, అదనపు లోడ్ వినియోగిస్తున్న 198 సర్వీసులను గుర్తించి రూ.7,38 లక్షల అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఆపరేషన్ ఇఇ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ను అక్రమంగా వినియోగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిపిఇ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కట్టా వెంకటేశ్వర్లు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి. శ్రీనివాసరావు , ఒంగోలు రూరల్-2 ఇఇ ఆర్.మోహన్ రావు, కొత్తపట్నం ఇన్ఛార్జి ఎఇ పి.చంద్రకాంత్ ,ఒంగోలు డివిజన్ సిబ్బంది, ఎఇలు ,ఎల్ఐలు ,ఎల్ఎంలు ,జెఎల్ఎం పాల్గొన్నారు

టిడిపి నాయకులతో సమావేశం

ప్రజాశక్తి -కనిగిరి

స్థానిక అమరావతి గ్రౌండ్లో కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 1,2 వార్డులకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ శ్రేణులతో టిడిపి కనిగిరి నియోజక వర్గఇన్ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని పరిస్థితుల గురించి చర్చించారు. ప్రతి ఓటరును కలిసి చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన సూపర్ సిక్స్ పథకాలను, మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించాలన్నారు.అనంతరం ఒకటవ వార్డు ఇన్ఛార్జిగా వివిఆర్ మనోహర రావు, రెండవ వార్డు ఇన్ఛార్జిగా తమ్మినేని వెంకట్ రెడ్డి ని నియమించారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, తెలుగు యువత నాయకులు షేక్ ఫిరోజ్, పట్టణ బీసీ విభాగం నాయకుడు చింతలపూడి తిరుపాలు, టిడిపి నాయకులు ఆర్వి.నారాయణ, కనిగిరి మనోహరరావు, ఈదర రవికుమార్, చింతలపూడి వాసుదేవరావు, కాశయ్య, బాల చెన్నయ్య, బాలమదార్, సుబ్బారావు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడు నాగిశెట్టి శ్రీనివాసులకు వైసిపి నాయకులు గురువారం ఆర్థిక సాయం అందజేశారు. వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి రూ. 10 వేలు, వైసిపి నాయకులు ముత్యాల నారాయణరెడ్డి రూ.10 వేలు, పాలుగుళ్ల మోహన్ రెడ్డి రూ.10 వేలు, బైరెడ్డి శ్రీనివాసులు రెడ్డి రూ.10 వేలు, వైసిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య రూ.5 వేలు, యూత్ అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య రూ. 5 వేలు, నాన్నసాని రాధాకష్ణ రూ.3 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

యర్రగొండపాలెం : పదో తరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు మంచి మార్కులు సాధించాలని గ్రేట్ సైకాలజిస్ట్ సింగంశెట్టీ అభిషేక్, దారపు నాగిరెడ్డి తెలిపారు. యర్రగొండపాలెంలోని కష్ణవేణిటాలెంట్ స్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలపై భయాన్ని జయించటం ఎలా అనే అంశంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎలాంటి ఆలోచనలు పెట్టుకోకుండా ప్రశాంతంగా పరీక్షలురాసిమంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ పాఠశాల ఇన్ఛార్జి రెహమాన్ పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి పెద్దపీట : తాటిపర్తి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వికలాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పెద్దపీట వేస్తున్నట్లు వైసిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక అంబేద్కర్ భవనంలో వికలాంగులకు బుధవారం ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ జిల్లా మేనేజర్ జి.అర్చన, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసిలు చేదూరి విజయభాస్కర్, వాగ్యా నాయక్, మాకం జాన్పాల్, సర్పంచులు రామావత్ అరుణాబాయి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, ఎఎంసి మాజీ ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్రెడ్డి, సింగారెడ్డి పోలిరెడ్డి, నాయకులు గుమ్మా యల్లేష్ యాదవ్, నర్రెడ్డి వెంకటరెడ్డి, రాములు నాయక్, జాన్, మురళీధర్రెడ్డి, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య పాల్గొన్నారు.



వికలాంగులకు ఉపకరణాలు అందజేస్తున్న చంద్రశేఖర్

వికలాంగురాలి జీవనానికి చేయూత

ప్రజాశక్తి-కొమరోలు

మండల పరిధిలోని బాధినేనిపల్లి గ్రామానికి చెందిన వర్ర నరస కుమారి అనే వికలాంగురాలికి దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో జీవనోపాధి కల్పించారు. రూ.50 వేలలో కిరాణా దుకాణం ఏర్పాటు చేసి గురువారం ప్రారంభించారు. అనంతరం నరసకుమారికి ఆ దుకాణం అప్పగించారు. ఈ సందర్భంగా దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు శరత్ బాబు మాట్లాడుతూ నరసకుమారి పుట్టుకతోనే వికలాంగురాలు అని తెలిపారు. కుటుంబానికి అండగా ఉండాల్సిన భర్త దూరం కావడంతో ఆమె రోజువారి కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. పిల్లలను చదివించు కొనేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సెక్రటరీ సిద్ధయ్య, ట్రెజరర్ కారుమంచి చిన్న పేరయ్య, సభ్యులు కామూరి శివరాం రెడ్డి, పి.చంద్రశేఖర్ పి.మయూరి , ఫ్రాన్సిస్ పుల్లయ్య, వద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి మద్దిపాడు

అంగన్వాడీ ఆయాలకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజూ గురువారమూ కొనసాగాయి. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో అంగన్వాడీ ఆయాలకు ప్రమోషన్లు ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హత కలిగిన ఆయాలకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఈ దీక్షలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు జయప్రద, అంగన్వాడీలు గోవిందమ్మ, ధనలక్ష్మి, రజని, వరలక్ష్మి, శ్రీదేవి, అంజమ్మ, నిర్మల, యశోద, సుశీల, శారద పాల్గొన్నారు.



దీక్షలు నిర్వహిస్తున్న అంగన్వాడీలు

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

యర్రగొండపాలెం : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైసిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. యర్రగొండపాలెంలో రూ. 23 కోట్ల వ్యయంతో నిర్మించిన వంద పడకల ప్రభుత్వ ఏరియా వైద్యశాలను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ ఎస్ఎన్.మూర్తి, ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసిలు చేదూరి విజయభాస్కర్, వాగ్యా నాయక్, మాకం జాన్పాల్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్రెడ్డి, సర్పంచి రామావత్ అరుణాబాయి, త్రిపురాంతకం దేవస్థానం ఛైర్మన్ ఐవి. సుబ్బారావు, మాజీ ఎంపిపి ఆళ్ల ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి చీరాల అభ్యర్థిపై వీడని ఉత్కంఠ

రెండో జాబితాలోనూ ఖరారు కాని వైనం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

చీరాల నియోజకవర్గం నుంచి టిడిపి తరపున ఎవరు బరిలో నిలవనున్నారనే ఉత్కంఠత ఆపార్టి శ్రేణుల్లో కొనసాగుతుంది. టిడిపి అధినేత చంద్రబాబు రెండు విడతల్లో తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. 34మందితో గురువారం విడుదల చేసిన రెండో జాబితాలో చీరాల టిడిపి అభ్యర్థి ప్రకటన ఉంటుందని భావించారు. కాని ఎలాంటి ప్రకటన రాలేదు. గతంలో మాదిరిగానే చీరాల అభ్యర్థి ఖరారు చివరిలో ఉంటుందని భావిస్తున్నారు. టిడిపిలో మొత్తంగా 144అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయనుంది. ఇప్పటి వరకు రెండు విడతల్లో 128మంది అభ్యర్థుల ప్రకటన చేశారు. ఇంకా 16స్థానాల్లో మాత్రమే టిడిపి అభ్యర్థుల ప్రకటన రావాల్సి ఉంది. ఇందులో చీరాల ఒకటిగా ఉంది. బాపట్ల జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో వైసిపి తరపున ఎవరు పోటీచేయనున్నారనే విషయమై స్పష్టత వచ్చింది. ఈనెల 16న అధికారికంగా జాబితా విడుదల జరుగుతుందని వైసిపి అధిష్టానం స్పష్టతనిచ్చింది. చీరాల నుంచి వైసిపి తరపున కరణం వెంకటేష్ పోటీ చేస్తున్నట్లు ఆ పార్టి అధిష్టానం ఇప్పటికే చెప్పడం జరిగింది. టిడిపి తరపున ఎంఎం కొండయ్య ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తూ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. అయితే కొండయ్య టిడిపి అభ్యర్థిగా ఖరారు అవుతారా? లేక కొత్తవారు వస్తారా అనే విషయమై స్పష్టత లేదు. టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు చీరాల టిడిపి ఇన్‌ఛార్జిగా వచ్చిన కొండయ్య రెండేళ్ళుగా చీరాలలో టిడిపిని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేశారు. చీరాల నుంచే ఎన్నికల బరిలో దిగుతానని చెబుతున్నారు. అయితే చేనేతలు అత్యధికంగా వుండే మంగళగిరి నుంచి నారా లోకేష్ పోటీ చేస్తున్న నేపథ్యంలో చేనేతలు అధికంగా ఉన్న చీరాల సీటును చేనేతలు కోరుతున్నట్లు చెబుతున్నారు. మంగళగిరిలో వైసిపి తరపున చేనేత వర్గానికి చెందిన అభ్యర్థి ఎన్నికల బరిలో నిలిచారు. చీరాలలో తప్ప మరెక్కడా చేనేతలు పోటీ చేసే అవకాశం లేదు. అందువలన చీరాల సీటును చేనేతలు కోరుతున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో చేనేతలను సర్దిచెప్పేందుకు చీరాల టిడిపి టిక్కెట్‌ను చేనేతలకు అనివార్యంగా ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొన్నట్లు చెబుతున్నారు. టిడిపి చీరాలల్లో జరిపిన పలు రకాల సర్వేల్లో స్థానికంగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అన్ని విధాలా శక్తి సామర్థ్యాలు కలిగిన అభ్యర్థి లభించని పరిస్థితి. ఈ కారణంగా మంగళగిరిలో నారా లోకేష్‌తో కలిసి పనిచేస్తున్న చేనేతల్లో స్థితిపరుడైన తిరువీధుల శ్రీనివాసరావు చీరాల నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపడంతో ఆయన పేరును టిడిపి అధిష్టానం పరిశీలనలోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. శ్రీనివాసరావు ఇప్పటికే చీరాల కొత్తపేటలో ఇల్లు తీసుకుని స్థానిక టిడిపి నేతలను కలుస్తున్నారు. ఒకవేళ చీరాల నుంచి కొండయ్యను తప్పించినట్లయితే నర్సరావుపేట నుంచి పోటీకి ఆయన పేరును టిడిపి అధిష్టానం పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. నర్సరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి వైసిపి తరపున యాదవ సామాజిక వర్గానికి చెందిన అనీల్ కుమార్ యాదవ్ ఎన్నికల బరిలో నిలచిన నేపథ్యంలో అదే సామాజిక వర్గానికి చెందిన కొండయ్యను టిడిపి తరపున అసెంబ్లీకి పోటీలో నిలపాలన్నది టిడిపి ఆలోచనగా తెలుస్తుంది. ఇలాంటి పలు కారణాలతో చీరాల టిడిపి అభ్యర్థి విషయమై తాత్సారం జరుగుతుందని, తుది జాబితాలో నిర్ణయం తీసుకుంటారని చెబుతున్నారు.



ఎంఎం కొండయ్య



తిరువీధుల శ్రీనివాసరావు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న తహశీల్దారు

కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - కర్లపాలెం

రక్త దానం చేయడం ప్రాణదానంతో సమానమని తహశీల్దారు నిర్మలానంద బాబా అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరం ఆయన ప్రారంభించారు. పొట్టి శ్రీరాములు పరిరక్షణ కమిటీ జిల్లా వైస్ చైర్మన్ వెంకట సుబ్బారావు వైద్యశిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బారావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర కీర్తికి నిలువెత్తు నిదర్శనం పొట్టి శ్రీరాములు అని అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదాతలకు సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సత్కరించారు. కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు సేవా సమితి అధ్యక్షులు రాంబాబు, కార్యదర్శి కోడూరి చంద్రశేఖరరావు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఈ పోలీసురావు పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని

మాజీ ఎంఎల్ఎ ముమ్మనేని పరామర్శ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను రేపల్లె మాజీ ఎంఎల్ఎ వెంకటసుబ్బయ్య గురువారం పరామర్శించారు. మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన కర్ర ప్రసాదరావు కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. టిడిపి నాయకులు కొడాలి వెంకట సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన సంస్కరణ సభలో పాల్గొన్నారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబాన్ని పరామర్శించారు. మృతుల కుటుంబాలకు టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట టిడిపి నాయకులు మాచర్ల నాగరాజు, దీపాల ప్రసాదు, వామనపల్లి కోటేశ్వరరావు, కూరపాటి రఘురామయ్య, జొన్నాదుల వెంకటేశ్వరరావు, అత్తలూరి బాలకృష్ణ పాల్గొన్నారు.



వైద్య సిబ్బందితో సమావేశం

మాతృ మరణాలు నివారించాలి

ప్రజాశక్తి - బాపట్ల

మాతృ మరణాలు నివారించేందుకు ప్రతి గర్భిణిని నమోదు చేసి అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేయించాలని జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో మాతృ మరణాలపై సిబ్బందితో గురువారం సమీక్ష నిర్వహించారు. గర్భవతులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, వ్యక్తిగత శ్రద్ధపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేయించుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శేషు కుమార్, జాన్ ప్రసాద్, కమిటీ సభ్యులు డాక్టర్ రామకృష్ణ హనుమాన్ పాల్గొన్నారు.

గిరిజన అభ్యున్నతికి కృషి

ఆత్మీయ సమావేశంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రాష్ట్రంలో గిరిజనుల బలోపేతం లక్ష్యంగా టిడిపి పనిచేస్తుందని, రానున్న రోజుల్లో గిరిజనులను ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేయడమే ధ్యేయమని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎంఎల్ఎ ఏలూరి సాంబ శివరావు అన్నారు. ఎంఎల్ఎ ఏలూరి క్యాంపు కార్యాలయంలో గిరిజనులతో ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఏలూరి మాట్లాడుతూ గిరిజనులకు టిడిపి ప్రభుత్వ హయాంలో మౌలిక వసతుల కల్పనకు విశేష కృషి చేశామని గుర్తు చేశారు. యానాది, లంబాడి, చెంచు, కోయ, గిరిజన కాలనీల్లో రోడ్లు, డ్రైన్లు, మంచినీరు, ఇండ్ల నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలు అందించి వారిని ఆర్థికంగా ఆదుకున్నామని అన్నారు. ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గిరిజన ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు టిడిపి మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని అన్నారు. గిరిజన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టిడిపి అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రణాళిక రచించారని అన్నారు. రానున్న టిడిపి ప్రభుత్వంలో గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాలు, లైట్లు, కాలనీ డెవలప్మెంట్, కాలనీవాసుల పిల్లలకు ఉచిత వైద్య, విద్యా సదుపాయం కల్పించే బాధ్యత తనదేనని అన్నారు. ఎస్టీలు ఉపాధి కోసం వలస వెళ్లకుండ ఆర్థిక పరిపుష్టికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు తిరుమల శెట్టి శ్రీనివాసరావు, పాలపర్తి కోటేశ్వరరావు, రాచూరి కుమార్, పొన్నరసు వెంకటేశ్వర్లు, పాలపర్తి శ్రీనివాసరావు, ఆవుల వెంకటేశ్వర్లు, కుంభ ప్రసాద్, సూర్య నాయక్, యందేటి కోటేశ్వరరావు, మల్ల వెంకటేశ్వర్లు, అద్దూర్ వెంకటేశ్వర్లు, ఇండ్ల శ్రీనివాసరావు, బాబు నాయక్, రాపూరి చెంచమ్మ, నల్లబోతు శీను, చేపూరి రమణమ్మ పాల్గొన్నారు.



గిరిజనులతో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు



మాట్లాడుతున్న ఎంపీడీఒ విజయశేఖర్

చెత్త నుండి సంపద సృష్టి

ప్రజాశక్తి - బాపట్ల

గ్రామాల్లో ఘన వ్యర్థాల నిర్వహణతో పరిసరాల పరిశుభ్రత తోపాటు చెత్త నుండి సంపద సృష్టించాలని ఎంపీడీఓ పి విజయ శేఖర్ పంచాయతీ సిబ్బందికి గురువారం సూచించారు. మండలంలోని ఈస్ట్ బాపట్ల పంచాయతీలో నందిరాజుతోట సంపద సృష్టి కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో క్లాప్ మిత్రాలు, పారిశుధ్య నిర్వహణలో గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. పంచాయతీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికుల జీతభత్యాల చెల్లింపులో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. ఘన, వ్యర్థాల నిర్వహణపై ఇఓ పిఆర్డి పులి శరత్ బాబు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్ర, షెడ్డు మిత్ర పాల్గొన్నారు.

సచివాలయం, ఆర్‌బికె ప్రారంభం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెద్దపులివారు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాలను గురువారం వేమూరు వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు, బాపట్ల జిల్లా అర్బన్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచి నీలఉషారాణి, రమేష్ అధ్యక్షత వహించారు. సభలో దేవినేని మల్లిఖార్జునరావు, అశోక్ బాబులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థకు చేరి కార్యకలాపాలకు ఆటంకంగా మారడంతో స్పందించిన సిఎం జగన్మోహన్ రెడ్డి నూతన సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి భవన నిర్మాణాలు చేపట్టడమే కాక ప్రజలకు పాలనను చేరువ చేశారని కొనియాడారు. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు వంటి అనేక భవనాలు ఆయా గ్రామాల్లో నూతనంగా రూపుదిద్దుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్ళుగా భావించి పాలన సాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థతోపాటు వాలంటరీ వ్యవస్థతో పాలనను ప్రజలకు చేరువ చేసిందని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు రాకుండా అధికారులే ప్రజల వద్దకు వెళ్లి అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి జగన్‌ను సిఎంగా ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. టిడిపి అరాచకాలను ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డివి లలిత కుమారి, జడ్పిటిసి టి ఉదయ భాస్కరి, నాయకులు చౌటూరి రవీంద్ర, మల్లేశ్వరరావు, బాలాజీ, నీల రమేష్, నాగరాజు పాల్గొన్నారు.



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న అశోక్ బాబు దేవినేని



గ్రామసభలో చీరాల ఆర్‌డిఒ సూర్యనారాయణరెడ్డి

భూసేకరణపై గ్రామసభ

ప్రజాశక్తి - కారంచేడు

వాడరేవు - పిడుగురాళ్ల జాతీయ రహదారి నిర్మాణానికి భూసేకరణపై స్థానిక పంచాయతీ వద్ద గురువారం గ్రామ సభ నిర్వహించారు. సభకు చీరాల ఆర్డీఒ సూర్యనారాయ ణరెడ్డి హాజరయ్యారు. వాడరేవు - పిడుగురాళ్ల జాతీయ రహదారి 167ఏ కింద కారంచేడు పరిదిలో భూములు నష్టపోయిన 12.4 ఏకరాల రైతుల పేర్లను, పొలాల విస్తీర్ణంతో కూడిన సమాచారాన్ని గ్రామ సభలో వివరించారు. జాతీయ రహదారి నిర్మాణం చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఎంత మంజూరు అవుతుందో వివరాలను తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు మోహర్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు మద్దతుగా నిరసనలు

ప్రజాశక్తి - పొదిలి

రైతులకు మద్దతుగా ఢిల్లీ నిర్వహించ తలపెట్టిన కిసాన్-మజ్దూర్ మహాపంచాయితీకి మద్దతుగా సిఐటియు నాయకులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ నల్ల చట్టాల రద్దు సందర్భంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం 2021లో ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఢిల్లీ బయలు దేరిన రైతులను నిలువరించి అత్యంత పాశవికంగా దాడి చేయడం ప్రభుత్వ దమనకాండకు నిదర్శనమన్నారు. దేశంలో వ్యవసాయాన్ని, రైతాంగాన్ని కాపాడుకోవాలంటే మోడీ వారి మిత్రులను ఓడించి కార్పొరేట్ విధానాలు వ్యతిరేకించాలన్నారు. అప్పుడే రైతాంగం కోరుతున్న చట్టాలను సాధించుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి : రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని కోరుతూ నిర్వహిస్తున్న చలో ఢిల్లీకి మద్దతుగా రైతు,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం మండల కార్యదర్శి కె.చిన్నపురెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2021 డిసెంబర్‌లో రైతుల పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. రెండేళ్లుగా రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నల్లచట్టాలు దొడ్డిదారిన అమలు చేస్తున్నట్లు తెలిపారు. సిఐటియు నాయకుడు పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని, దాని మద్దతుదారులను రాబోయే ఎన్నికల్లో ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు బెజవాడ శ్రీనివాసరావు , నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు, శ్రీల్లూరి కృష్ణయ్య, శ్రీను, వ్యవసాయ కార్మికసంఘం నాయకులు ఎస్.ఆదినారాయణ, పులి ఓబులరెడ్డి,



పొదిలిలో నిరసన తెలుపుతున్న నాయకులు


చీమకుర్తిలో నిరసన తెలుపుతున్న నాయకులు

సిఐటియు నాయకులు శంకర కనకరాజు పాల్గొన్నారు.

శింగరాయకొండ : రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ తలపెట్టిన చలో ఢిల్లీకి మద్దతుగా రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఆర్‌టిసి బస్టాండ్ నుంచి కందుకూరు రోడ్డు వరకు రైతులు రైతు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు కె. వీరారెడ్డి టంగుటూరి రాము ఆర్.మోహన్, కె.నాంచార్లు, ఎస్‌కె. సుల్తాన్, షేక్ జాకీర్ హుస్సేన్, బాలాజీ రెడ్డి,అంబటి కొండలరావు, డి.నాగేశ్వరరావు పులగుర కృష్ణయ్య, కె. బాలకోటయ్య, ఐ.రవిబాబు, పరె నాగరాజు, మన్నె శ్రీనివాసులు, ప్రసాదు చిమటా శ్రీను పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తలపెట్టిన చలో ఢిల్లీకి మద్దతుగా ఉభయ రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో రైతులకు ఇచ్చిన హామీలు, స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలన్నారు. నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా బాల నాగయ్య, నాయకులు దగ్గుపాటి సోమయ్య, సిఐటియు నాయకులు

డికె.రఫీ, డివైఎఫ్‌ఐ నాయకులు ఏనుగుల సురేష్ కుమార్, సిపిఎం నాయకులు జవ్వాజి రాజు, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమారెడ్డి, ఉపాధ్యక్షుడు దుగ్గంపూడి పిల్లి కొండయ్య, అందే నాసరయ్య ఏరువ పాపిరెడ్డి, గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఒర్సు తిరుపతయ్య, ఒర్సు ఆదివయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండపి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో తలపెట్టిన రైతు పోరాటానికి మద్దతుగా కొండపిలో సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కెజె.మస్తాన్ మాట్లాడుతూ 2021 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్తకిసాన్ మోర్చా నాయకులు వై.చంద్రశేఖర్, ఆర్.లక్ష్మి, ముప్పరాజు చిన్నబ్రహ్మయ్య, ఏసు పోగు రూబెన్, దేవూరి బ్రహ్మయ్య, శ్రీనివాసులు,బ్రహ్మారెడ్డి దాసుపాల్గొన్నారు.

యర్రగొండపాలెం : మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిర్వహిస్తున్న రైతు మహా ధర్నాకు మద్దతుగా స్థానిక పూల సుబ్బయ్య విగ్రహం వద్ద గ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు కోసం రైతులు 13 నెలల పాటు నిర్వహించిన చారిత్రాత్మక పోరాట విరమణ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య,కృష్ణగౌడ్, సాంబయ్య, విస్సరూపాచారి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


మార్కాపురంలో నిరసన తెలుపుతున్న నాయకులు


శింగరాయకొండలో నిరసన తెలుపుతున్న నాయకులు


టిడిపిలో చేరిన వారితో డాక్టర్ ఉగ్ర

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- పామూరు

పామూరు-2 ఎంపిటిసి ఆకు వెంకటేష్, మరో నలుగురు వార్డు సభ్యులు, మరికొందరు గురువారం టిడిపిలో చేరారు. ఉగ్ర నరసింహారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడ వెంకటేశ్వర్లు, ఎస్‌కె. రహంతుల్లా, ఎం.రమణయ్య ,ప్రభాకర్, మౌలాలి, అమీర్ బాబు, యారో ప్రసాద్ రెడ్డి ,డివి .మనోహర్, దర్శి రాము, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిద్దలూరులో...

గిద్దలూరు : అర్థవీడు మండలం పాపినేనిపల్లె గ్రామానికి చెందిన ఎంపిటిసి మీనిగే వెంకట సుబ్బమ్మ, మరికొందరు గురువారం టిడిపిలో చేరారు. స్థానిక కార్యాలయంలో టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేశారు. అశోక్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో మీనిగే రంగ కాశయ్య, నగరూరి వెంకటేశ్వర రెడ్డి, బొల్లు సోమిరెడ్డి, అర్థవీటి అశోక్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - గిద్దలూరు

మండల పరిధిలోని సంజీవరావు పేట పంచాయతీకి చెందిన 21 కుటుంబాల వారు గురువారం టిడిపిలో చేరారు. మార్కాపురం ఎమ్మెల్యే, వైసిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి కర్త కుందూరు నాగార్జున రెడ్డిలో వారు పార్టీలో చేరారు. నాగార్జునరెడ్డి వారికి కండువాలు కప్పి వైసిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసిపిలో చేరిన వారిలో సిరిగిరి దిబ్బయ్య, వేములపాటి చెన్నయ్య, వేములపాటి కేసన్న, వేములపాటి శేఖర్, వేములపాటి పిచ్చయ్య, రాచకొండ ప్రసన్న, సిరిగిరి ఓబులేసు, రాచకొండ కాశీఉన్నారు.

సచివాలయాల్లో తనిఖీ

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలోని నాలుగు సచి వాలయాలను మార్కాపురం డిఎల్‌డిఒ బివిఎన్.సాయి కుమార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. అనంతరం మూమెంట్ రిజిస్టర్ తనిఖీ చేశారు. సచివాలయాలకు వచ్చిన అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించకపోయినా, అర్జీదారులకు ఇబ్బంది కలిగించినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబివుల్లా, సచివాలయ సిబ్బంది దిలీప్, బద్దు నాయక్, ఉమా దేవి పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల నిరసన

యర్రగొండపాలెం : మార్కాపురం డివిజన్ పరిధిలోని విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించంలో విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు నాగేశ్వరరావు విఫలమయ్యారని ఎపిఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ డివిజనల్ అధ్యక్ష కార్యదర్శులు కె.మల్లికార్జునరావు, సిహెచ్.రవికాంత్ తెలిపారు. కార్మికుల ప్రధాన సమస్యలను ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు దృష్టికి తీసుకెళ్లినా స్పందించక పోవడం శోచనీయమన్నారు. సబ్ స్టేషన్ సిబ్బందిని డిస్ట్రిబ్యూషన్‌లకు కేటాయించే విషయంలో ఓ యూనియన్ సభ్యులకు మాత్రమే ఉద్దేశపూర్వకంగానే వారు అడిగిన చోటకు కేటాయించినట్లు తెలిపారు. అక్రమ డిప్యూటేషన్ ఆర్డర్‌లను రద్దు చేయాలన్నారు. ఈ నెల 17న మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలియజేయనున్నట్లు తెలిపారు. 21న మార్కాపురం డివిజన్ ఆఫీసు ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు చెప్పారు.

ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి -కనిగిరి

సార్వత్రిక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. కనిగిరి పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలు వద్ద ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన కాన్ఫరెన్స్‌హాల్ ను ప్రారంభించారు. రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అందరూ సహకరించాలన్నారు. అనంతరం ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలు, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.

కొండపి : ఎన్నికల కోడు రాలేదని అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవనిజిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ హెచ్చరించారు. తహశీల్దారు కార్యాలయంలోని ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను గురువారం సందర్శించారు. అనంతరం నియోజకవర్గ స్థాయి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



కొండపిలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

ఎన్నికల కోడ్ రాకపోయిన అధికారులు తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికల కోడ్ ఎప్పుడైనా రావచ్చునని తెలిపారు. ఎంసిసి, ఎస్‌ఎస్‌టి,యుఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, వివిటి, అకౌంట్స్, ఫిర్యాదులు, రిపోర్ట్సు, మేనేజ్మెంట్, టీమ్స్ నోడల్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులపై సమీక్షించారు. సార్వత్రిక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు 16 విభాగాలకు సంబంధించి నోడల్ అధికారులను జిల్లా, నియోజకవర్గ స్థాయిలో నియమించినట్లు తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణమైనా వచ్చే అవకాశం ఉందన్నారు. నోటిఫికేషన్ వచ్చిన నాటి నుంచి ఎం.సిసి(మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్) అమల్లోకి వస్తుందని తెలిపారు. నోడల్ అధికారులు ఎన్నికల నియమావళిపై అవగాహన పెంచుకొని ఎన్నికల కోడ్ అమలులో వచ్చినప్పటి నుంచి తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. అనంతరం మండల పరిధిలోని గోగినేనివారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక

పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలు, సలహాలు చేశారు.

రాజకీయ నాయకులతో సమావేశం

వివిధ పార్టీ నాయకులతో కలెక్టర్ దినేష్‌కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకుడు కెజె.మస్తాన్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఒకే కుటుంబానికి చెందిన వారి ఓట్లు జిగ్‌జాగ్‌గా ఉన్నాయని, వాటిని సరిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అడిషనల్ ఎస్‌పి శ్రీధర్‌రావు, కొండపి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కుమార్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ విశ్వేశ్వరరావు, సెక్టార్ అధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

దర్శి : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో ఎన్నికల నిమావళి, నిబంధనలపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల భద్రత, కౌంటింగ్ మిషన్లపై సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అధికారులు సక్రమంగా నిర్వహించేదుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఆర్‌ఒ లోకేశ్వరరావు, వివిధశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త మృతి

ప్రజాశక్తి - చెరుకుపల్లి


అంగన్వాడి వర్కర్ పిచ్చమ్మ

మండలంలోని తూర్పు పాలెం పంచాయితీ బడే వారిపాలెం అంగన్‌వాడి కార్యకర్త పిచ్చమ్మ (57) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆమె మృతదేహానికి అంగన్‌వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ నివాళి అర్పించారు. 30ఏళ్లుగా అంగన్‌వాడీ కార్యకర్తగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో పిచ్చమ్మ మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఇటువంటి వారికి ప్రభుత్వం సరైన న్యాయం చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మృతి చెందినప్పుడు బీమా, మట్టి ఖర్చులు చెల్లించాలని ఆందోళనలు చేసినప్పుడు చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇప్పటికైనా హామీ నెరవేర్చాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మనిలాల్, యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వై మేరీమణి ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు మంగాదేవి, సంతోష కుమారి పాల్గొన్నారు.


సిఎం సహాయ నిధి చెక్కు అందచేస్తున్న వైసీపీ నాయకులు

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని పలువురికి సిఎం సహాయనిధి చెక్కులను వైసీపీ నాయకులు గురువారం పంపిణీ చేశారు. అలవలపాడు గ్రామానికి చెందిన పేర్ల జయరామయ్యకు సిఎం సహాయనిధి కింద మంజూరైన రూ.46వేల విలువైన చెక్కును వైసీపీ మండల ఇన్చార్జి బిజ్జం శ్రీనివాసరెడ్డి అందజేశారు. షేక్ జుబేర్‌కు రూ.26వేలు, నూజిల్లపల్లి గ్రామానికి చెందిన కొల్లి ఆంజనేయులుకు రూ.20వేలు, బూదవాడ గ్రామానికి చెందిన పులిఖండం అంజమ్మకు రూ.23వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు, నాయకులు గాదె బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.


పరీక్షా కిట్లు అందజేస్తున్న హెచ్‌ఎం నిరీక్షణరావు

విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 10వ తరగతి విద్యార్థులకు అవసరమైన పరీక్షా కిట్లను పాఠశాల హెచ్‌ఎం కర్ర అరుణ్ కుమారి, మాజీ హెచ్‌ఎం కనపర్తి నిరీక్షణరావు చేతుల మీదగా గురువారం అందజేశారు. పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. 10వ తరగతి విద్యార్థులకు జీవితానికి తొలిమెట్టు లాంటిదని అన్నారు. దీనిలో మంచి ఫలితాలు సాధిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సూచించారు. 10వ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. తల్లి, దండ్రులకు కూడా గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఆ మేరకు విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలను పొందాలని తద్వారా పాఠశాలకు, గ్రామానికి మంచి గుర్తింపు సాధించాలని సూచించారు. ఈ మేరకు విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వస్తువులను కిట్టు రూపంలో అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ చందు సాంబశివరావు, ఉపాధ్యాయులు శివరామ కృష్ణ, గుర్రం మురళీమోహన్, కంచర్ల సుజాత పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థుల జాబితాలో ఉంటా

పార్టీ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

ప్రజాశక్తి - చీరాల


వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించబోయే వైసిపీ ఎంఎల్ఎ అభ్యర్థుల జాబితాలో తన పేరు ఉంటుందనే నమ్మకం తనకు ఉన్నట్లు వైసిపి ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. మండలంలోని రామ కృష్ణపురం క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ కార్యక్రమాలన్ని తాను ప్రజల్లోకి తీసుకోని వెళ్ళమని అన్నారు. గడప గడపకు కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. అనుకోని ఘటన వల్ల తనకు కొంత జాప్యం ఏర్పడిందని అన్నారు. తన కాలు శస్త్ర చికిత్స జరిగిన నేపథ్యంలో మిగిలిన ఆయా గ్రామాల్లో సభలు నిర్వహించి నూరు శాతం పూర్తి చేస్తా అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరు, పార్లమెంట్ అభ్యర్థిగా ప్రస్తుత ఎంపి నందిగం సురేష్ పేర్లు ప్రకటిస్తారనే నమ్మకంతో తాను ఉన్నట్లు తెలిపారు. జాబితా వచ్చాక తమను గెలిపించాలని కోరారు. గడిచిన నాలుగేళ్లలో వైసిపీ పథకాలు, ప్రభుత్వ పాలన వల్ల నియోజక వర్గంలో ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకం మేరకు ప్రశాంత వాతావరణం కల్పించామన్న నమ్మకం కలిగితే తమను గెలిపించాలని కోరారు. గతంలో నెలకొన్న పరిస్థితుల కారణంగానే తన తండ్రిని గెలిపించారని భావిస్తున్నట్లు చెప్పారు. అదే వారసత్వం తాను కొన సాగిస్తానని అన్నారు. అభివృద్ధి, ప్రశాంత వాతావరణం కోసం తనకు సహకరించాలని కోరారు. గ్రూపులకు అతీతంగా అర్హులైన వారాందరికీ సహాయ, సహకారం అందిస్తామని అన్నారు. ఎన్నికల్లో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కోసం పనిచేస్తామని అన్నారు. తమపై తప్పుడు ప్రచారం చేసేవారికి సందర్భం వచ్చినప్పుడు తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు.

ఉద్యోగాలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - వేటపాలెం


విద్యార్థులను అభినందిస్తున్న వనమ రామకృష్ణరావు

స్థానిక సెయింట్ ఆన్స్ పాలిటెక్నిక్ కళాశాల 3వ సంవత్సరం చదువుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులకు గోద్రేజ్ కన్స్యూమర్ ప్రాడక్ట్స్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఐదుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఒంగోలులోని దామచర్ల ఆంజనేయుల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలో చెన్నైకి చెందిన గోద్రేజ్ కన్స్యూమర్ ప్రాడక్ట్స్ కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎం వేణు గోపాలరావు తెలిపారు. ఇంటర్వ్యూల్లో 31 మంది ఉద్యోగాలకు ఎంపిక కాగా వారిలో 5 గురు తమ కళాశాల విద్యార్థులు ఉన్నట్లు డిప్లమా డెప్యూటి డైరెక్టర్ (పాలిటెక్నిక్) కె విజయభాస్కరరెడ్డి తెలిపారు. ఇసిఇ నుండి కె స్వాతి, ఎస్ వసంత, ఎన్ గోవర్ధిని, ఇఇఇ నుండి ఎం లోహిత, వై మౌనిక ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఏడాదికి రూ.3.00లక్షల వేతనం, ఉచిత వసతి, భోజన, భీమా ఇతర సౌకర్యాలు కల్పిస్తారని ప్రాంగణ ఎంపికల అధికారి ఎన్ పూర్ణచంద్రరావు తెలిపారు.

వాడీవేడిగా మండల సమావేశం

కుందుర్రు పంచాయితీ కార్యదర్శిపై పిర్యాదు

ప్రజాశక్తి - సంతమాగులూరు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ జి కాశయ్య

మండలంలోని కుందుర్రు పంచాయతీ నిధుల విషయంలో పంచాయతీ తీర్మానం లేకుండానే కార్యదర్శి ఆనంద్ నిధులు దుర్వినియోగం చేశాడని సర్పంచి బొమ్మినేని నారాయణ ఎంపీడీఓ జి కాశయ్యకు ఫిర్యాదు చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాలులో ఎంపీపీ ఎనుబర్ల ఎలమంద అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సమావేశం గురువారం నిర్వహించారు. 2023లో కుందుర్రు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపట్టిన పనులకు చెల్లింపు వివరాల పనులకు తీర్మానాలు ఇవ్వాలని, కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సర్పంచి నారాయణ డిమాండ్ చేశారు. వ్యవసాయ అదికారిణి లావణ్య మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ నెల్లో వచ్చిన మిచౌంగ్ తుఫాన్ తాకిడికి పంటలు దెబ్బతిని 409మంది రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ కింద రూ.36లక్షలు మంజూరైనట్లు తెలిపారు. త్వరలోనే రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ అవుతాయని తెలిపారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు అభివృద్ధి చెందాయని, రానున్న విద్యా సంవత్సరంలో పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించే విధంగా ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంఈఓ వి కోటేశ్వరరావు కోరారు. మహిళా సంఘాల ద్వారా పురుగు మందులు లేని వ్యవసాయం చేపట్టనున్నట్లు ఏపీఎం దుడ్డు మస్తానరావు తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాల్లో మరుగు దొడ్లు నిర్మించాలని అంగన్‌వాడి సూపర్ వైజర్లను ప్రజా ప్రతినిధులు కోరారు. సంతమాగులూరు నుండి బాపట్ల వరకు ఆర్టీసీ బస్సు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఒకి తెలిపారు. సమావేశంలో పశువైద్యం, రెవిన్యూ, విద్యుత్, హౌసింగ్, ఎన్ఎస్పి, ఆర్అండ్బి అధికారులు గైర్ హాజరయ్యారు. సమావేశానికి రాని శాఖల నుండి వచ్చే సమావేశానికైనా హాజరయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - యద్దనపూడి


ఎంఎల్ఎ ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిన ప్రజలు

మండలంలోని పూనూరు గ్రామానికి చెందిన ఎస్‌టి కాలనీ వాసులు స్థానిక శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు సమక్షంలో టిడిపిలో గురువారం చేరారు. వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఎంఎల్ఎ ఏలూరి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు టిడిపికి సపోర్ట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోయపాటి సాంబయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.


సమావేశంలో ఛైర్మన్ కట్టా మంగ

చర్చ లేకుండానే అజెండా ఆమోదం

ప్రజాశక్తి - రేపల్లె

ఎలాంటి చర్చ లేకుండా అజెండాలని 17అంశాలను మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ కట్టా మంగ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతూ అజెండాలో 17 అంశాలను పొందుపర్చారు. ఈ అంశాలకు ఏకగ్రీవంగా సభ్యులు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్ పర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, విశ్వనాథ గుప్తా, కమిషనర్ బిఆర్ఎస్ శేషాద్రి, ఎఈ రోహిణి, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.


మంగళగిరి ఎంఎల్ఎ ఆర్‌కెకు పసుపు రైతుల వినతి

పసుపు రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - కొల్లూరు

రెండు నెలల క్రితం దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్ని ప్రమాదంలో లక్ష బస్తాలు పసుపు అగ్నికి దగ్ధమై రైతులు తీవ్రంగా నష్టపోయారని మంగళగిరి ఎంఎల్ఎ ఆళ్ల రామకృష్ణారెడ్డికి నష్టపోయిన పసుపు రైతులు వివరించారు. ఇంత వరకి ప్రభుత్వం స్పందించలేదని ఆయనను కలిసి వివరించారు. వెంటనే పరిష్కారం చూపించాలని కోరారు. నష్టపోయిన రైతుల రాష్ట్ర కన్వీనర్, బాపట్ల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య కోరారు.


వైసీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దేవినేని, అశోక్ బాబు

వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మద్దుల కుబేరుడు షాపింగ్ కాంప్లెక్స్‌లో వైసీపీ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. బాపట్ల జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబులు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యక్రమాలు నిర్వహించుకోవాల్సి ఉందని అన్నారు. ఎవరు ఎలాంటి అపోహలకు గురికాకుండా అందరూ కార్యాలయాన్ని వినియోగించుకోవాలని కోరారు. మద్దుల కుబేరుడు జ్ఞాపకార్థం కుమారుడు గిరిధర్ ఈ కార్యాలయాన్ని పార్టీకి అప్పగించటం అభినందనీయమని అన్నారు. కార్యాలయం ప్రారంభంలోనే భట్టిప్రోలు నుండి ఐదు వైశ్య కుటుంబాలు టిడిపి నుండి వైసీపీలో చేరారు. టిడిపి నుండి వైసిపిలో చేరేందుకు అనేకమంది సిద్ధంగా ఉన్నట్లు అశోక్ బాబు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపు కోసం సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజల వద్దకే పాలన అందిస్తూ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సిఎం వైఎస్ జగన్మోన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కుందేటి రమేష్, మండల ఉపాధ్యక్షులు కె పిచ్చయ్యశాస్త్రి, ఎంపిటిసి కౌతరపు పద్మావతి, సూర్యపల్లి పిఎసిఎస్ చైర్మన్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు (చిన్న బుజ్జి), ఎంపీపీ డివి లలిత కుమారి, జడ్పిటిసి తిరుపీధుల ఉదయ్ భాస్కరి, సర్పంచ్ దారా రవి కిరణ్మయి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కౌతరపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అద్దంకి నుండి హైదరాబాద్‌కూ ఐదు గంటల ప్రయాణమే.. అద్దంకి నుండి బాపట్లకూ

బాపట్ల ప్రయాణంపై ప్రయాణికుల బేజారు

ప్రజాశక్తి - పంగులూరు

జిల్లా కేంద్రం బాపట్ల ప్రయాణమంటే ఈ ప్రాంత ప్రయాణికులు "అయ్యబాబోయ్" అంటున్నారు. అందులోనూ ఆర్టిసి బస్ ప్రయాణం అంటే ప్రాణాంతకమే. అద్దంకి నుండి హైదరాబాద్‌కు వెళ్లాలంటే 300 కిలోమీటర్ల దూరం కేవలం నాలుగు గంటల్లో వెళ్లవచ్చు. అదే జిల్లా కేంద్రమైన బాపట్లకు 80కిలోమీటర్లు ప్రయాణం చేయాలన్న నాలుగు గంటలు పడుతుంది. హైదరాబాదు వెళ్లాలంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. ప్రశాంతంగా సంతోషకరమైన ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నారు. అదే 80కిలోమీటర్ల దూరంలోని బాపట్లకు వెళ్లాలంటే పట్టే నాలుగు గంటలు ప్రయాణికులకు నరకం కనిపిస్తుంది. బాపట్ల జిల్లా కేంద్రం ఏర్పడిన తర్వాత అద్దంకి డిపో నుండి బాపట్లకు పల్లె వెలుగు సర్వీసు ప్రారంభించారు. ఈ సర్వీసు ఉదయం 6 గంటలకు బయలుదేరి 10గంటల తరువాత బాపట్ల చేరుతుంది. అద్దంకి, రేణింగవరం,



ముప్పవరం, పంగులూరు, ఇంకొల్లు, పర్చూరు, చెరుకూరు మీదగా బాపట్లకు బస్సు నడుస్తుంది. సుమారు 80కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాలంటే ప్రయాణికులకు ఇబ్బందిగా తయారైంది. ఈ రోడ్డు మార్గం ముప్పవరం నుండి బాపట్ల వెళ్లే వరకు అంతా గుంతలమయమే. గ్రామీణ డొంక రోడ్లలో బస్సు నడవాల్సి ఉంది. అద్దంకి నుండి అనేక మంది ఉద్యోగులు, చిన్న చిన్న వ్యాపారులు ప్రయాణిస్తూ ఉంటారు. జిల్లా కేంద్రంలోని అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు కోసం నిరంతరం ప్రయాణికులు వెళ్తున్నారు. అయితే ఉదయాన్నే ఈ బస్సు ఎక్కిన ప్రయాణికులు సాయంత్రానికి ఇంటికి చేరుకుంటానన్న గ్యారెంటీ లేదు. బస్సులో ప్రయాణం వలన ఒళ్లంతా హూనం అవటం, సాయంత్రానికి ఒళ్ళు నొప్పులు, జ్వరము వస్తుంది. అద్దంకి నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో ఉన్నప్పుడు జిల్లా కేంద్రమైన ఒంగోలు వెళ్లాలంటే ఇక్కడ నుండి గంటలోపు ప్రయాణం. అదే ఇప్పుడు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే నాలుగు గంటల ప్రయాణంతో పాటు నరకయాతన అనుభవించాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం అద్దంకి నుండి ఎక్స్‌ప్రెస్ బస్సును నడపడంతో పాటు మరో రెండు సర్వీసులను కూడా ఇక్కడి నుండి నడిపితే ప్రయాణం కొంత సులభతరం అవుతుందని ప్రయాణికులు భావిస్తున్నారు. జిల్లా కేంద్రమైన బాపట్లకు వెళ్లి రావడం కన్నా తెలంగాణ రాష్ట్ర కేంద్రం హైదరాబాద్‌కు వెళ్లి రావటం సులభంగా ఉందని ఇక్కడ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్

ప్రజాశక్తి -కారంచేడు

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని ఆదిపూడి గ్రామంలో అంగన్‌వాడి పౌష్టికాహార వక్షోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ హిమబిందు చెప్పారు. పోషణ పక్వాడ కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు. గర్భిణీలకు రక్తహీనత గురించి వివరించారు. తృణ ధాన్యాలు గురించి, మునగాకు, ఆకుకూరలు, కూరగాయలు ప్రతి ఒక్కరూ తీసుకోవడం వలన పోషణ కలుగుతుందని వివరించారు. గర్భవతులు, బాలింతలకు టిహెచ్‌ఆర్ పంపిణీ చేశారు.

వేటపాలెం : పౌష్టికాహారం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎసిడిపిఓ ఎం సుచిత్ర తెలిపారు. 1వ అంగన్‌వాడీ సెంటర్లో గురువారం జరిగిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆరేళ్లలోపు పిల్లలకు ఎత్తు, బరువు తీసి లోప పోషణకు గురైన పిల్లల తల్లులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రక్త హీనతతో వున్న గర్భవతులు, బలింతలకు తీసుకోవలసిన పౌష్టికాహారం గురుంచి వివరించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు తల్లి పాలతో పాటు తప్పనిసరిగా అనుబంధ పోషకాహారం ఇవ్వనున్నట్లు చెప్పారు. బాలామృతంతో వివిధ రకాల వంటలను తయారు చేసి తల్లులకు చూపించారు. కార్యక్రమంలో సూపెర్వైసర్ ఎస్ పుష్పవల్లి, కార్యకర్త భార్గవి, తల్లుల్లు పాల్గొన్నారు.

చీరాల : అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులకు బాలామృతం పౌష్టికాహారాన్ని అందిస్తుందని సూపర్వైజర్ బి కుముద్వతి అన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా పట్టణంలోని జయింతిపేట, అరిటాకుల నగర్లో పౌష్టికాహార పక్షోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందించే చిరుధాన్యాల్లో ఎన్నో రకాల పోషక విలువలు ఉంటాయని అన్నారు. ఈసందర్భంగా అత్త కోడళ్ళు వంటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆషా వర్కర్లు మనో రంజితం, అంగన్‌వాడీ కార్యకర్తలు డి విజయలక్ష్మి, కె అనిత, రేవతి, పి పెర్సీ, పి నిర్మల, కె రమాదేవి, ఎ ఇందిరమ్మ, జి ప్రవళిక, జ్యోతి పాల్గొన్నారు.



ఐసిడిఎస్ వేటపాలెం ప్రాజెక్టు ఏసిడిపిఓ సుచిత్ర



పౌష్టిక ఆహార వారోత్సవాల ర్యాలీలో అంగన్వాడి విద్యార్థులు

పేదలకు అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి - చీరాల



సచివాలయం ప్రారంభంలో బలరాం, వెంకటేష్

పేదలందరికి అభివృద్ధి పథకాలు అందిస్తూ వైసీపీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని వైసిపి ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం ఉన్నత పాఠశాల ఆవరణంలోని ఓపిటిలో గురువారం జరిగిన వైఎస్సార్ చేయూత నాలుగో విడత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైఎస్ఆర్ చేయూత ద్వారా నియోజకవర్గంలో 14,175 మందికి రూ.96కోట్లు లబ్ది జరిగిందని అన్నారు. పేదలకు ఇలాంటి పథకాలు ఇంకా అందాలంటే మరల జగన్మోహన్‌రెడ్డి సిఎం కావాలని అన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ వైసిపికి మద్దతుగా నిలిచి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ కె చక్రవర్తి, ఎంపీడీఓ శోభారాణి, డిఆర్డిఏ పిడి కృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళ జాయింట్ సెక్రటరీ మల్లెల లలితరాజశేఖర్, చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జై సన్ బాబు, వైసిపి మండల అధ్యక్షులు అసాది అంకాలరెడ్డి, బొడ్డు సుబ్బారావు, జిల్లా కార్యదర్శి బండారు శివ పార్వతి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, ఎస్‌టి సెల్ అధ్యక్షులు నల్లబోతుల రాజ్ కుమార్, ఆర్బికే చైర్మన్ కావూరి రమణరెడ్డి, కౌన్సిలర్స్ కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, మామిడాల రాములు, మించాల సాంబశివరావు, సీనియర్ నాయకులు నాదెండ్ల కోటేశ్వరరావు, బిట్రా శ్రీనివాసరావు, పృధ్వి ధనుంజయ, బుర్ల మురళికృష్ణ, మచ్చా సువార్త, శీలం వేంకటేశ్వరమ్మ, షేక్ మస్తాన్, బక్కా శివ ప్రసాదరెడ్డి, జనరల్ సెక్రటరీ చిలుకోటి శ్రీనివాసరావు, పట్టెం డేవిడ్ మనోహర్, పర్వతనేని శ్రీనివాసరావు, గుంటూరు వెంకట సుబ్బారావు, పాలపర్తి నాగేశ్వరరావు, బక్కా అద్దంకిరెడ్డి, దేవరపల్లి అబ్రహం, మాచర్ల ఆంజనేయులు, బండారు జ్వాల, బుర్ల శివ, బొల్లాపల్లి బెంజిమాన్, ఏపీఎంలు సుబ్బారావు, శ్రీనివాసులు, మెప్మా సిఎంఎం సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఉపాధి పనులతో మెరుగైన ఆర్థికస్థితి

ప్రజాశక్తి - పంగులూరు



పనులు పర్యవేక్షిస్తున్న బొంత అర్జునరావు

గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకోవాలని నీటి యాజమాన్య సంస్థ జిల్లా సంచాలకులు బొంతా అర్జునరావు కోరారు. మండలంలోని రేణింగవరంలో గల రైతు వారి కుంటలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలను ఆయన గురువారం పరిశీలించారు. కూలీలు సకాలంలో పనిలోకి వచ్చి పని చేస్తే మంచి కూలి వస్తుందని అన్నారు. ఆర్థిక సంవత్సరం చివరిలో ఉన్నాము కనుక ఎక్కువ మందికి వంద రోజులు పని దినాలు పూర్తి చేసుకునే విధంగా పనిలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేష్, అదనపు కార్యక్రమ అధికారి కె సంతోషం, ఈసి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు

ప్రజాశక్తి - రేపల్లె



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సీఐ నజీర్ బేగ్ అన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు డిఎస్పి టి మురళీకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని గుడ్డికాయ లంక, బేతపూడిలో సిఆర్‌పిఎఫ్ బలగాలతో గురువారం కవాతు నిర్వహించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా దళాల పహారా పెంచామని, ఈపాటికే పెనుముడి వద్ద ప్రత్యేక పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ హరిబాబు పాల్గొన్నారు.



ఈ పంట నమోదు జాబితా పరిశీలిస్తున్న ఎఒ వెంకటకృష్ణ

'ఈ-పంట' జాబితా ప్రచురణ

ప్రజాశక్తి - అద్దంకి

రబీ ఈ -పంట నమోదు చేసిన తుది జాబితా అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రచురించినట్లు ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. సింగరకొండపాలెంలో 173మంది రైతుల పేర్లతో ప్రచురించిన జాబితా ఆయన గురువారం పరిశీలించారు. మండలంలో 2980మంది రైతులు 7895ఎకరాల్లో ఈ పంట నమోదు చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతులతో పాటు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ఓటు విలువను గుర్తించండి

ప్రజాశక్తి - బాపట్ల

ఓటు విలువను గుర్తించి రాజ్యాంగ లక్ష్యాల పరిరక్షణకు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు పిసి సాయిబాబు అన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీఒ హోంలో ప్రజాస్వామ్యం, ఎన్నికలు, ఓటరు చైతన్యం అనే అంశంపై గురువారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ నాయకులు ఎరవేసే ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. కార్యదర్శి కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఓటుకు డబ్బు మద్యం వంటి ప్రలోభాలు పెరిగిపోయాయని అన్నారు. నగదు రహిత ఓటుతోనే అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఓటరు చైతన్యంపై ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ బండికళ్ల బాబురావు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆట్ల బాలాజీరెడ్డి, డివి రమణయ్య, లింకన్, మారుతీరావు, శివశంకరరెడ్డి, మల్లికార్జునరెడ్డి, జి సుగంధరావు, దాసరి లక్ష్మి, నిర్మలమ్మ, మహాలక్ష్మి పాల్గొన్నారు.



ఆర్‌బికెలో రైతులతో మాట్లాడుతున్న ఎడి వై రామకృష్ణ

అందుబాటులో ఎరువులు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ సంచాలకులు వై రామకృష్ణ సూచించారు. మండలంలోని కావూరు రైతు భరోసా కేంద్రాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న రైతులతో ఆయన మాట్లాడారు. రైతు భరోసా కేంద్రాలు అన్నిటిలో నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వాటిని రైతులు కొనుగోలు చేయవచ్చని సూచించారు. వాటన్నింటినీ రైతులు సద్వినియోగం చేసుకొని అదనపు ఆదాయాలు పొందాలని సూచించారు. వ్యవసాయ రాయితీలు, ప్రభుత్వ పథకాలను రైతులకు తెలిపారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు అక్తర్ హుస్సేన్, ఎఇఒలు, విఎఏలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పమిడి వెంకట్రావు

గిట్టుబాటు ధర కల్పించాలి: రైతుసంఘం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం రైతు పండించిన పంటకు మద్దతు ధర నిర్ణయించి చట్టబద్ధత చేయాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు డిమాండ్ చేశారు. మండలంలోని గంగవరంలో గురువారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి వ్యకాసం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా రైతు సంఘం నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు, బొడ్డపాటి లక్ష్మీనారాయణ, మలసాని వెంకటేశ్వర్లు, దుగ్గినేని బ్రహ్మయ్య పాల్గొన్నారు.


నియామక పత్రాలు అందజేస్తున్న డాక్టర్ భగవాన్‌నాయక్

నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కషి చేయాలని రెగ్యులర్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు జిజిహెచ్ సూపరింటెండెంట్ భగవాన్‌నాయక్ సూచించారు. ఇటీవల ప్రభుత్వం రెగ్యులర్ చేసిన నలుగురు ల్యాబ్ టెక్నీషియన్‌లకి రెగ్యులర్ పత్రాలను అందజేశారు. ఎక్కడ ఉద్యోగం చేసినా నిబద్ధతతో పనిచేయాలని చెప్పారు. ఈ సందర్భంగా నలుగురి సిబ్బందిని డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మంజుల, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మికుమారి అభినందించారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

కౌంటింగ్ కేంద్రంలో పూర్తి రక్షణ చర్యలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ కౌంటింగ్ కేంద్రంలో పూర్తి రక్షణ చర్యలతో పాటు కౌంటింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు సక్రమంగా చూసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రం బాపట్లలో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రంను కలెక్టర్, ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ శ్రీధర్‌లతో కలసి నిశితంగా పరిశీలించారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ సత్తిబాబు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా


రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవసరమైన రోడ్డు భద్రతా చర్యలు సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా రవాణా అధికారి సురేష్ వివరించారు. ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ పోలీస్ శాఖ పరంగా ప్రమాదాలు నివారించేందుకు తీసుకున్న చర్యలను వివరించారు. సమావేశంలో నేషనల్ హైవేస్ అధికారి వెంకట్ దీపక్, క్రైమ్ డిఎస్పి జగదీష్ నాయక్, డిసిహెచ్‌ఎస్ శేషుకుమార్, ప్రజా రవాణా శాఖ డియం శ్రీనివాస్, బాపట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

మహిళలకు అండగా ప్రభుత్వం

- జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ - వైఎస్ఆర్ ఈబిసి నేస్తం చెక్కులు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కులమతాలకు అతీతంగా పేద మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. వైఎస్ఆర్ ఈబిసి నేస్తం పథకంలో భాగంగా వరుసగా మూడో ఏడాది 2023-24 ఆర్థిక సంవత్సరానికి అర్హులైన మహిళల బ్యాంకు ఖాతాలలో నిధులు జమ చేయడానికి నంద్యాల జిల్లా బనగానపల్లిలో గురువారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి అనుబంధంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమంలో వెంకాయమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకారావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాతతో కలిసి లబ్ధిదారులకు బ్యాంకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ప్రస్తుత విడతలో జిల్లాలో 38,001 మంది లబ్ధిదారులకు రూ.57 కోట్ల ఆర్థిక ప్రయోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. మేయర్ మాట్లాడుతూ గంగాడ సుజాత మాట్లాడుతూ మహిళాభ్యుదయానికి, మహిళలు స్వయం శక్తితో ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా నిలుస్తోందన్నారు. ఈ దిశగా అమలు చేస్తున్న పథకాలే ఇందుకు నిదర్శనమన్నారు. మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ కొమ్మూరి కనకారావు మాట్లాడుతూ ఆర్థిక అసమానతలను తొలగించి పేదలు కూడా ముందడుగు వేసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారించిందన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ టి.


బాపట్లలో చెక్కు అందజేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

రవికుమార్, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ జె. ఏడుకొండలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నిరుపేద మహిళల అభ్యున్నతికి కృషి

బాపట్ల జిల్లా: నిరుపేద మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కషి చేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. వైఎస్ఆర్ ఈబిసి నేస్తం పథకం కింద లబ్ధిదారులైన మహిళలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా బనగానపల్లిలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గురువారం బటన్ నొక్కి ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి కలిసి లబ్ధిదారులకు చెక్కు రూపంలో నగదు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ ఏ ఈ ఓ చిట్టిబాబు పాల్గొన్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించండి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు
- పౌర సరఫరాల మేనేజర్‌కి వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా సివిల్ సప్లైస్ కార్పొరేషన్ పరిధిలో అన్ని స్టాక్ పాయింట్లలో పని చేస్తున్న హమాలీల సమస్యలు పరిష్కరించాలని హమాలీల అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా పౌర సరఫరాల మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కాలం సుబ్బారావు మాట్లాడుతూ చౌక దుకాణ డీలర్లకు దగ్గరకు స్టాకు చేర్చే సమయంలో ఇవ్వాల్సిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, రెండు నెలల బిల్లులు ఇంతవరకు చెల్లించలేదన్నారు. వెంటనే చెల్లించే విధంగా, గోడౌన్ బిల్లులు, డీలర్ బిల్లులు ప్రతినెల మొదటి వారంలోనే ఇవ్వాలన్నారు. 2023 సంవత్సరపు యూనిఫారం ఇంతవరకు


వినతిపత్రం అందజేస్తున్న సుబ్బారావు, హమాలీలు

ఇవ్వలేదని వెంటనే ఇచ్చి కుట్టు కూలి కూడా చెల్లించాలని కోరారు. జిల్లాలోని అన్ని పాయింట్లు వద్ద ఇటీవల చేరిన కార్మికులకు పిఎఫ్ కటింగ్ చేయించి వారికి పిఎఫ్ నెంబర్లు కేటాయించాలని కోరారు. హమాలీలుగా పనిచేస్తూ దాదాపు నాలుగు సంవత్సరాలనుంచి చనిపోయిన నలుగురికి, రిటైర్ అయిన 20 మందికి ఇంతవరకు పిఎఫ్ చెల్లించలేదన్నారు. ఈ విషయాన్ని అధికారులు సక్రమంగా పట్టించుకొని ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ సకాలంలో చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని సివిల్ సప్లై స్టాక్ పాయింట్ల వద్ద కార్మికుల తాగటానికి, వాడుకొనటానికి అవసరమైన నీటిని తెప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బిందే ఆంజనేయులు, కార్యదర్శి భత్తుల గోపాలరావు, పి శ్రీనివాసరావు, కె.వెంకటయ్య, సిహెచ్ మురళి, రామకోటయ్య, సురేష్, శివ నారాయణ పాల్గొన్నారు

ప్రజా పోరాట యోధురాలు బృందాకరత్

'రీటా నేర్చిన పాఠం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మహిళా ఉద్యమ నేత, ప్రజా పోరాట యోధురాలు, ఐద్వా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి బందాకరత్ అని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి తెలిపారు. ప్రజా పోరాట యోధురాలు, ఐద్వా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి బందాకరత్ జ్ఞాపకాలను రీటా నేర్చిన పాఠం అనే పేరుతో ప్రజాశక్తి బుక్ హౌస్ ప్రచురించారు. గురు వారం ఆ పుస్తకాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ప్రకాశం జిల్లా నేతలు ఐద్వా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ బందాకరత్ ఉద్యమ నేపథ్యం, తన బాల్య జీవితం, తను ఎంచుకున్న మార్గం వైపు పయనించడానికి ఎదురైన ఆటంకాలు, దారి తీసిన పరిస్థితులు ఈ పుస్తకంలో



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఐద్వా నాయకులు

ఉన్నాయన్నారు. జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ పి కల్పన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల కోసం పనిచేసే కార్యకర్తలంతా, ప్రత్యేకంగా మహిళా ఉద్యమాల్లో పాల్గొనేవారు ఈ పుస్తకాన్ని తప్పక చదవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాశక్తి బుక్ హౌస్ నిర్వాహకురాలు పి రజిని మాట్లాడుతూ బందా కారత్ జ్ఞాపకాల పేరుతో విడుదలైన ఈ పుస్తకం ధర రూ.200లు ఉందని, 100 రూపాయలకే పాఠకులకు అందిస్తున్నామన్నారు. పరిమిత కాపీలు మాత్రమే ఉన్నాయని, ఈ అవకాశం పాఠకులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షమ్మీ, ఐద్వా జిల్లా నాయకురాల్లు యన్.మాలతి, జి. ఆదిలక్ష్మి, కె.రాజేశ్వరి, బి.పెద్ద గోవిందమ్మ, పాల్గొన్నారు.


భద్రతా ఏర్పాట్లపై మాట్లాడుతున్న ఎస్పీజీ బృందం

బహిరంగ సభ భద్రతా ఏర్పాట్లపై ఎస్పీజీ సమీక్ష

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బొప్పూడి వద్ద ఈ నెల 17న ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొనే ఉమ్మడి సభ భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బందం గురువారం సమీక్షించింది. టిడిపి నేతలు సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను వారికి వివరించారు. సభాస్థలి, పార్కింగ్, వాహన రాకపోకలకు ఉన్న మార్గాలు, చుట్టుపక్కల ప్రదేశాలను ఎస్పీజీ బందం సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు. సభకు ఎంత మంది హాజరయ్యే అవకాశం ఉంది.. ప్రధానితో పాటు ఇంకా ఎవరెవరు వేదికపై ఉంటారన్న సమాచారాన్ని తెలుగుదేశం-జనసేన-బీజేపీ నేతల నుంచి సేకరించారు. ప్రధాని పర్యటన భద్రతకు రాష్ట్ర పోలీసులు చేస్తున్న సన్నాహకాలను కూడా ఎస్పీజీ బృందం అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర పోలీసుల తరుపున గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు, పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్, పలు జిల్లాల ఎస్పీలు వీరికి సహకరించనున్నారు. ఎస్పీజీ అధికారులతో కలిసి వారు కూడా సభాస్థలిని పరిశీలించారు. సభా ఏర్పాట్లు ఎప్పుడు పూర్తవుతాయి, ఎప్పటికల్లా ప్రధానమంత్రి కూర్చునే వేదికను ఎస్పీజీకి అప్పగిస్తారని అడిగి తెలుసుకున్నారు. బ్లూబుక్‌గా పిలిచే భద్రత నిబంధనల మేరకు ఏర్పాట్లు ఎలా ఉండాలో కూడా తెలుగుదేశం నేతలకు, పోలీసులకు ఎస్పీజీ బందం పలు రకాల సూచనలు చేశారు. మాజీ మంత్రులు పత్తిపాటి పుల్లారావు, ఆలపాటి రాజా, చీరాల టిడిపి ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య, టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

కొండపిలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కొండపి నియోజకవర్గం లోని 6 మండలాల్లో పలు అభివద్ధి పనులకు జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.కోటీ 7 లక్షలా 90 వేలు మంజూరైనట్లు రాష్ట్ర మంత్రి, కొండపి సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల పల్లెపల్లెకు వెళుతున్న సమయంలో గ్రామాల్లో నాయకులు తన దష్టికి తెచ్చిన పలు అభివద్ధి పనులకు జిల్లా పరిషత్ నుంచి నిధులు మంజూరు చేయించామన్నారు. ఆరు మండలాల్లో 22 పనులు ఈ నిధులతో చేపట్టడం జరుగుతుందన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

విద్యార్థులు ఇష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలంలోని పేర్నమిట్ట బీవీ సుబ్బయ్య హైస్కూల్లో గురువారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ జరిగింది. ఈ సందర్భంగా పదో తరగతి ప్రీ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బి.కోటిలింగం, ముఖ్య సలహాదారు ఎస్.వెంకటేశ్వరరావు, మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల(హైదరాబాద్) ప్రొఫెసర్ డాక్టర్ బి.రవిప్రసాద్, ప్రభుత్వ కళాశాల మ్యాథ్స్ లెక్చరర్ ఎస్వీ సత్యనారాయణ, విశ్రాంత హెచ్ఎం కృష్ణయ్య, హెచ్ఎం వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.